ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యమివ్వాలి

- జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూన్ 24: ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యమిచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 68 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు. ఇందులో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ఆర్డీవోలు, మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు ఉన్నారు.

వృద్ధులను వేధిస్తే కఠిన చర్యలు

ఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

జగిత్యాల/ జగిత్యాల టౌన్, జూన్ 24: వృద్ధులను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్పీని కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి పుష్పగుచ్ఛం, సీనియర్ సిటిజన్స్ చట్టం పిలుపు పత్రికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ జిల్లా ఉపాధ్యక్షుడు పీసీ హనుమంతరెడ్డి, ఎండీ యాకూబ్, వెల్మల ప్రకాశ్‌రావు, సింగం గంగాధర్, సయ్యద్ యూసుఫ్, ఎండీ ఇక్బాల్, దేవేందర్‌రావు, పబ్బా శివానందం ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్ డే

జగిత్యాల కలెక్టరేట్, జూన్ 24: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ సోమవారం గ్రీవెన్స్ డేను నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు. 30 మంది ఎస్పీకి ఫిర్యాదు చేయగా, సంబంధిత పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

సంజయ్..డౌన్ డౌన్

- జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్‌లో చేరికపై బీఆర్ఎస్ భగ్గు
- జిల్లావ్యాప్తంగా గులాబీ శ్రేణుల ధర్నాలు
- ఆయన ఇంటి ముట్టడికి యత్నం
- పలుచోట్ల దిష్టిబొమ్మల దహనాలు
- తెలంగాణ ద్రోహికి బుద్ధిచెబుతామని హెచ్చరికలు

జగిత్యాల/జగిత్యాల రూరల్/ జగిత్యాల అర్బన్, జూన్ 24: 'జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ డౌన్ డౌన్..తెలంగాణ ద్రోహికి బుద్ధి చెబుతాం..అవకాశవాది రాజకీయ జీవితాన్ని సమాధిచేస్తాం..'అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలతో హోరెత్తించాయి. కారు గుర్తుపై గెలిచి హస్తం పార్టీ వంచన చేరడంపై భగ్గుమన్నాయి. సోమవారం జగిత్యాల జిల్లావ్యాప్తంగా నిరసనలు తెలిపాయి. పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు జిల్లాకేంద్రంలోని ఆయన ఇంటిని, దవాఖానను ముట్టడించి బైఠాయించారు. రాజీనామా చేయాలని ఇంటి గోడలకు స్టిక్కరు అంటించారు. స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద మాకునూరి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత హాజరై శ్రేణుల్లో ఆత్మస్థైర్యం నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన సంజయ్ బీఆర్ఎస్‌ను వీడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆత్మహత్యాసదృశ్యమైన చర్యగా అభివర్ణించారు. కార్యకర్తలు అధైర్యపడవద్దని..కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని భరోసా నిచ్చారు. కష్ట కాలంలో పార్టీని మోసం చేసిన సంజయ్‌ని జగిత్యాలలో తిరుగనివ్వమని, అలాంటి ఆయన బతికినా చచ్చిన శవంతో సమానమేనన్నారు. నీతి నిజాయితీ తెలంగాణ పౌరుషం ఉంటే, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ గెలువాలని సవాల్ విసిరారు. కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ సంజయ్ ఉద్యమంలో లేకున్నా పార్టీ టికెట్ ఇస్తే నమ్మకద్రోహం చేశారని విరుచుకుపడ్డారు. దావ వసంతా సురేశ్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత కాలికి బట్ట కట్టకుండా తిరిగి మూడుసార్లు, ఎమ్మెల్యే గా గెలిపిస్తే ద్రోహం చేయడం బాధాకరమన్నారు. మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ నిజంగా నీకు దమ్ము ధైర్యం ఉంటే కారు గుర్తుపై గెలిచిన నువ్వు రాజీనామాచేసి మళ్లీ ప్రజల మన్ననన పొందాలన్నారు. ఇందులో బీఆర్ఎస్ సీనియర్ నేత ఓరుగంటి రమణారావు, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ హరిచారణ్‌రావు, జడ్పీటీసీ నాగంభూమన్న, కేడీసీసీబీ మెంబర్ రాంచందర్‌రావు, ఎంపీపీ సంధ్యారాణి, రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, రాయికల్ మండలాధ్యక్షుడు కొల శ్రీనివాస్, శీలం ప్రియాంక, ఉదయశ్రీ, నాగేశ్వర్ రావు, వొల్లెం మల్లేశం పాల్గొన్నారు.

జగిత్యాలలో ఫ్లకార్డులతో ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెట్‌పల్లిలో..

మెట్‌పల్లి,జూన్24 జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ దిష్టిబొమ్మ ను సోమవారం మెట్‌పల్లి పాత బస్టాండ్ వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దహనం చే శారు. బీఆర్ఎస్ నుంచి గెలుపొంది కాంగ్రెస్‌లో చేరడం దారుణమని ఖండించారు. ఇక్కడ ఎంపీ పీ సాయిరెడ్డి, నేతలు తోట శ్రీనివాస్, దేవమల్ల య్య, పీసు తిరుపతిరెడ్డి, శ్రీధ రాజగౌడ్, ము దాం న ర్సింలు, బద్దం శేఖర్‌రెడ్డి, నోముల గంగాధర్, రాం రెడ్డి, జగన్, నరే శ్, కిషోర్, వెంకటేశ్ ఉన్నారు.

మెట్‌పల్లి: సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మల్యాల: దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

సంజయ్ ఇంటి గోడకు స్టిక్కర్ అతికిస్తున్న కార్యకర్తలు

మల్యాలలో..

మల్యాల, జూన్ 24: మల్యాలలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధుసూదన్‌రావు, తిరుపతి రెడ్డి, తిరుపతి, అజహర్, రియాజ్, అనిల్‌రెడ్డి, అమీర్, ప్రవీణ్, కొంక నర్సయ్య, మల్లేశం గౌడ్, దుర్గయ్య, రంజిత్, శైలేశ్ ఉన్నారు.

కరెంట్ షాక్‌కు ఒకరి బలి

గంగారాం(ఫైల్)

కోరుట్ల రూరల్, జూన్ 24 : మండలంలోని సర్వరాజ్‌పూర్‌లో విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం...గ్రామానికి చెంది న కొక్కు నడిపి గంగారాం (55) పశువుల కొట్టంలో వర్షపునీరు వస్తుందని రేకుల షెడ్డును సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ వైర్ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ప్రోత్సాహకం విడుదల

జగిత్యాల టౌన్, జూన్ 24: జిల్లాలో ఆయిల్‌పామ్ రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహక నిధులు విడుదల చేసినట్లు జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి ప్రతాప్‌సింగ్ తెలిపారు. 2022-23కు సంబంధించి 661 మంది రైతులకు చెందిన 1796 ఎకరాలకు రూ. 75.39 లక్షలు రాయితీని విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. 2023-24 మొదటి సంవత్సర సాగుకు సంబంధించి మిగిలిపోయిన 296 మంది రైతులకు చెందిన 646 ఎకరాలకు రూ. రూ. 27.11 లక్షలు, అంతర పంట సాగు, ఆయిల్‌పామ్ తోటల యాజమాన్యం కోసం ఎకరానికి రూ. 4200 చొప్పున విడుదల చేసినట్లు తెలిపారు.

బిల్లులు చెల్లించాలి

జగిత్యాల, జూన్ 24: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, కోడిగుడ్ల బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం రూ. 10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని సోమవారం జగిత్యాల కలెక్టర్ బీ సత్యప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సీఐటీయూ జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన మాట్లాడుతూ తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక మధ్యాహ్న భోజన కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన వేతనం కొన్ని జిల్లాల్లో కొన్ని మండలాల్లో మాత్రమే ఇచ్చారని, అది కూడా నెల నెలా సక్రమంగా ఇవ్వడం లేదన్నారు.

'ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు'

కథలాపూర్, జూన్ 24:ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ముంతాజిబొద్దీన్, ఎంపీడీవో శంకర్, ఎస్ఐ నవీన్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం కథలాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. వాగుల్లో నుంచి ఇసుకను తీసుకువచ్చి గ్రామాల్లో అక్రమంగా నిల్వ ఉంచితే తమకు సమాచారం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఇసుకను ట్రాక్టర్లు, లారీలల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారం ఉందని, ఇకనుంచి పకడ్బందీగా నిఘా ఉంచాలన్నారు. చెరువుల్లో నుంచి అక్రమంగా మట్టిని తీసి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీవో ప్రవీణ్, ఆర్ఐ నగేశ్ ఉన్నారు.

అధికారులపై ఫిర్యాదు

సారంగాపూర్, జూన్24: మండలంలోని అర్పల్లి గ్రామానికి చెందిన పడిగెల రాజిరెడ్డి గ్రామంలో చేసిన సీసీరోడ్డు పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వడం లేదని సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామంలోని గొల్లవాడలో ఈజీఎస్ ద్వారా చేసిన సిమెంట్ రోడ్డు పనికి రూ, 21,547 రావాలన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ప్రత్యేకాధికారి ఎంపీవో శశికుమార్ పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

తిర్మలాపూర్‌లో కత్తిపోట్ల కలకలం

కొడిమ్యాల, జూన్ 24: మండలంలోని తిర్మలాపూర్‌లో ఆదివారం రాత్రి కత్తిపోట్ల కలకలం రేగింది. ఎస్ఐ సందీప్ వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అవునూరి విష్ణువర్ధన్‌కు ఇదే గ్రామానికి చెందిన ఉల్లెందుల అంజయ్యకు పాత కక్షలు ఉన్నాయి. ఈ క్రమంలో ఆదివారం సాయంత్ర విష్ణువర్ధన్ ఒంటరిగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా అంజయ్య పదునైన కత్తితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ విష్ణువర్ధన్‌ను కరీంనగర్ దవాఖానకు తరలించారు. విష్ణువర్ధన్ తండ్రి వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్ఐ తెలిపారు.

ప్లే స్కూల్ ప్రారంభం

కథలాపూర్, జూన్ 24: మండలకేంద్రంలో మాస్ట్రో కిడ్స్ ప్లే స్కూల్‌ను సోమవారం ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు ఆట, పాటలతో కూడిన విద్యను అందించి చదువు లవైపు ప్రోత్సహించాలన్నారు.

నేడు రైతునేస్తం

సారంగాపూర్, జూన్24: సారంగాపూర్ రైతువేదిక ఆవరణలో మంగళవారం రైతు నేస్తం లో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంటల సాగు పద్ధతులపై అవగాహన కల్పించనున్నానని ఏవో తిరుపతి నాయక్, ఏఈవో వెంకటేశ్ సోమవారం తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు.

పల్లెల అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయద్దు

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- ఇబ్రహీంపట్నం మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి హాజరు

ఇబ్రహీంపట్నం,జూన్ 24: పల్లెల్లో అభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం చేయద్దని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సూచించారు సోమవారం మండల పరిషత్‌లో ఎంపీపీ జాజాల భీమేశ్వరీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పంచాయతీ రాజ్‌పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డబ్బు, కోమటి కోండాపూర్ మధ్య బీటి రోడ్డు, కొన్ని గ్రామాల్లో పక్కా అంగన్‌వాడీ భవనాలు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా బీటీ రోడ్డు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కంతం భారతి, వైస్ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీడీవో రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రసాద్, కో-ఆప్షన్ సభ్యులు చిన్నారెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మండల పరిషత్ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

ఆత్మీయ సమ్మేళనం

ఐదు సంవత్సరాలు ఇబ్రహీంపట్నం ఎంపీపీగా జాజాల భీమేశ్వరీ, ఎంపీటీసీల సభ్యుల పదవీ కాలం ముగుస్తుండడంతో సోమవారం మండల సర్వసభ్య సమావేశం అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జాజాల భీమేశ్వరీ-జగన్‌రావు, జడ్పీటీసీ కంతం భారతి-రమేశ్ దంపతులు, వైస్ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీ దంపతులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జాజాల భీమేశ్వరీ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కల్వకంట్ల విద్యాసాగర్‌రావు సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా శాయశక్తులుగా అభివృద్ధి చేశానని, అధికారులు సహ య స హకారాలు అందించారన్నారు. అందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. కోరుట్ల యువ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తో మాకు పనిచేసే అవకాశం లేకపోయిందని ఇంకా కొన్ని రోజులు వారితో పనిచేసే అవకాశం ఉంటే బాగుండేదన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి చేసిన ప్రజాప్రతినిధులకు మళ్లీ అవకాశం రావాలని ఆకాంక్షించారు.

ప్రాణం పోయినా పార్టీ మారను..

ప్రాణం పోయినా పార్టీ మారేది లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల తేల్చిచెప్పారు. సోమవారం ఇబ్రహీంపట్నం లో విలేకరులతో మాట్లాడారు. కొందరు తాను పార్టీ మారుతున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని, తన ముందున్న కర్తవ్యం ప్రజలకు సేవలందించడమేనని స్పష్టం చేశారు. కొందరు రాజకీయ లబ్ధికోసం పార్టీ మారుతున్నారని విమర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, నాయకులు జగన్‌రావు, కంతం మహేశ్, చిన్నారెడ్డి ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మల్లాపూర్, జూన్ 24: గ్రామాల్లో సీజనల్ వ్యాధుల వ్యాప్తిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండలంలోని రాఘవపేటను సందర్శించారు. పలు కాలనీలు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. వర్షకాలంలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. నివారణ చర్యలను తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇక్కడ మండల వైద్యాధికారి వాహిని, మలేరియా అధికారి సత్యనారాయణ, సీహెచ్‌వో రాంమోహన్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రాఘవపేటలో డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్

ఇంటర్‌లో నవ్య కాలేజీ విద్యార్థినుల సత్తా

విద్యార్థినులను అభినందిస్తున్న కరస్పాండెంట్, ప్రిన్సిపాల్

జగిత్యాల/ జగిత్యాల టౌన్, జూన్ 24: ఇంటర్ సప్లిమెంటరీ, ఇంప్రూవ్‌మెంట్ ఫలితాల్లో జగిత్యాలలోని నవ్య బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థినులు ఎంపీసీ, బైపీసీ, సీఈసీల్లో స్టేట్ ర్యాంకులు సాధించినట్లు కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్ తెలిపారు. ఎంపీసీ లో మామిడిపెల్లి హేమశ్రీ 466 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు, బైపీసీలో గడిపెల్లి హాసిని 436 మార్కులతో స్టేట్ 2వ ర్యాంకు, సీఈసీలో ఆకుల సాత్విక 483 మార్కులతో జిల్లా ఫస్ట్ ర్యాంకు, ఎంపీసీలో బొల్లారపు సోని యా 465తో స్టేట్ 3వ ర్యాంకు, బైపీసీలో కండ్లపెల్లి భావన 434 మార్కులతో స్టేట్ 4వ ర్యాంకు సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులను నరేశ్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ అభినందించారు.

'రీయంబర్స్‌మెంట్' విడుదల చేయాలి

జగిత్యాల/ జగిత్యాల టౌన్, జూన్ 24: ప్రైవేట్ కాలేజీల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని ప్రజావాణిలో తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల మెనేజ్‌మెంట్ అసోసియేషన్ సభ్యులు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌కు విన్నవించారు. మూడేండ్ల నుంచి బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీంతో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 19న శాంతియుతంగా దీక్ష చేసినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆక్షేపించారు. ఇక్కడ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ఎస్‌యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేశ్, జగిత్యాల జిల్లా డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షుడు, కోరుట్ల అరుణోదయ డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ పీ ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్, శ్రీచైతన్య డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ రాజేందర్, మెట్‌పల్లి వాగ్దేవి డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ వేణుగోపాల్ ఉన్నారు.

తాట్లవాయ్ అడవిలో వృద్ధురాలి మృతదేహం

రాయికల్, జూన్24: మండలంలోని కట్కాపూర్ గ్రామానికి చెందిన ఆవుల పోచమ్మ(60) సోమవారం అడవిలో శవమై కనిపించింది. తాట్లవాయ్ కైరిగూడెం గ్రామాల మధ్య ఉన్న అడవిలో ఆమె మృతదేహాన్ని స్థానికులు కనుగొన్నారు. ఏఎస్ఐ దేవేందర్ వివరాల ప్రకారం.. పోచమ్మ ఇంట్లో ఒంటరిగా ఉంటుందని తెలిపారు. వారం రోజుల క్రితం ఇంట్లోనుండి కట్టెల కోసం వెళ్లిందని పేర్కొన్నారు. సోమవారం తాట్లవాయ్ గ్రామస్తులకు కుళ్లిపోయిన మృతదేహం కనిపించగా పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహానికి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. కూతురు లక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనా స్థలాన్ని జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి పరిశీలించారు.

గుమ్లాపూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరీ

- 12 తులాల బంగారం, రూ. లక్ష నగదు అపహరణ

కోరుట్ల రూరల్, జూన్ 24: మండలంలోని గుమ్లాపూర్‌లో ఆదివారం అర్ధరాత్రి తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆర్ఎంపీ తెడ్డు రమేశ్ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం వేరే గ్రామానికి వెళ్లారు. అర్ధరాత్రి ఆగంతకులు తాళం పగులగొట్టి ఇంటిలో ఉన్న 12 తులాల బంగారం, రూ.లక్ష నగదును చోరీ చేశారు. సోమవారం ఉదయం స్థానికులు గమనించి రమేశ్‌కు సమాచారం అందించారు. బాధితుడు ఇంటికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటనా స్థలానికి సీఐ సురేశ్‌బాబు క్లూస్ టీం సభ్యులతో సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. రమేశ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి,జూన్24: కలెక్టర్‌గా నియమితలైన సత్యప్రసాద్‌ను సోమవారం కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్పీకి శుభాకాంక్షలు

మెట్‌పల్లి,జూన్24:ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అశోక్ కుమార్‌ను సోమవారం కోరుట్ల ఎమ్మెల్యే డా కల్వకుంట్ల సంజయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో శాంతి భద్రతల అంశంపై ఎస్పీతో చర్చించారు.

సంఘ భవనాలు ప్రారంభం

ఇబ్రహీంపట్నం,జూన్ 24 : మండలంలోని గోదూర్‌లో గంగాపుత్ర సంఘం, దూదేకుల (నూర్‌భాషా) సంఘాల భవనాలను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల సోమవారం ప్రారంభించారు. గంగపుత్ర సంఘానికి సీడీపీ నిధుల నుంచి రూ.3లక్షలు, నూర్‌భాషా సంఘానికి ఏఐడీ నిధుల నుంచి రూ.8లక్షలు మంజూరు కాగా అట్టి భవనాలను ప్రారంభించామని చెప్పారు.

దివ్యాంగుడికి వీల్ చైర్..

కథలాపూర్, జూన్ 24: మండలంలోని రాజారాం తండా గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బీజేపీ నాయకులు సోమవారం బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం చింతకుంటలో మంతెన స్వామి అనే దివ్యాంగుడికి వీల్ చైర్ అందించారు. ఇందులో సురిగి వెంకటేశ్, లకావత్ తిరుపతి, కోరుట్ల రాజేశ్, మార్క లక్ష్మణ్, లకావత్ రాజేశ్, బానోత్ రాము, తిరుపతి, జలేంధర్, శ్రీకాంత్ ఉన్నారు.

జేఎన్టీయూ సెంటర్‌ను సందర్శించిన జేసీ

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ

కొడిమ్యాల, జూన్ 24: నాచుపల్లి జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నుంచివారం రోజుల పాటు నిర్వహిస్తున్న టీజీపీఎస్సీ పరిక్షా కేంద్రాన్ని జిల్లా జేసీ రాంబాబు పరిశీలించారు. సోమవారం 85 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 35 మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్, తహసీల్దార్ రాజమణి, ఎస్ఐ సందీప్ ఉన్నారు. జిల్లా వైద్యాధికారి సమియుద్దీన్ సెంటర్‌ను పరిశీలించారు. వెంట సీహెచ్‌వో రాజశేఖర్, సూపర్‌వైజర్ మురశి, ఆశ వర్కర్ సంధ్యఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలి

వెల్గటూర్, జూన్ 24: ఐదేండ్లలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని మండల మాజీ సర్పంచ్‌లు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ సత్య ప్రసాద్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైతు వేదికలు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. అయి తే బిల్లులు రాక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కొమ్ము రాంబాబు (కొత్తపేట), మారం జలేంధర్‌రెడ్డి (ఎండపల్లి), ద్యావనల్లి లక్ష్మి (తాళ్లకొత్తపేట), మెతుకు స్వరూప-స్వామి (గొడిసెలపేట), అనుమాల తిరుపతి (ముత్తునూర్) ఉన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో విద్యాసాగర్‌రావు

పెద్దమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన

కోరుట్ల, జూన్ 24: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు పెద్దమ్మ తల్లి 15వ ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, బీ ఆర్ఎస్ జి